NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త



తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

సోమ వారం

7-4-2025

03

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీ నివాస్ గౌడ్‌ను ఘనంగా సన్మానించిన స్వర్ణ గౌడ్



**హైదరాబాద్ నీలగిరి వార్త :**
డిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ కు చేరుకున్న బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీ నివాస్ గౌడ్ ను శనివారం సోమాజీ గూడ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం మహిళ వైస్ ప్రెసిడెంట్ స్వర్ణ గౌడ్ ఆద్వర్యంలో ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ సన్మానం లో కుల్కచర్ల శ్రీనివాస్, శ్యామ్, విక్రమ్, సంధ్యా,రేణుకా ఉన్నారు.

## గ్రూప్ వన్‌లో మూడవరోజు సాధించిన వరంగల్ ఆర్యవైశ్య ముద్దుబిడ్డ

### అయిత నితీష్ సన్మానించిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ



**వరంగల్ సిటీ నీలగిరి వార్త.**
వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో దేశాయిపేట కమిటీ తరపున గ్రూప్ వన్ లో మూడవ ర్యాంకు సాధించిన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ అయిత. నితీష్ ని వారికి కుటుంబం సమక్షంలో బంధుమిత్రుల సమక్షంలో జిల్లా అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి తల్లిదండ్రులు అయితు వీరేశం మంజుల తో పాటు సోదరుడు బంధువులు మహాసభ నాయకులు దాచేపల్లి సీతారాం అల్లాడి వీరభద్రయ్య శోభన్ అనంతల వీరేందర్ బుజ్జా వెంకటేశ్వర్లు యాద గణేష్ చోల్లేటి కిషన్ పాల మురళీధర్ రాము సతీష్ అయిత ప్రసాద్ తో పాటు శ్రీనివాస్ రాజమౌళి మహిళా విభాగం నాయకురాలు తదితరులు పాల్గొన్నారు పెద్ద ఎత్తున అందరూ సన్మానం చేసి ఉన్నత స్థానానికి పొందాలని అందరికీ సేవలు అందించాలని కన్నతల్లి సేవలను గుర్తించాలని జిల్లాలు ఎప్పుడు మర్చిపోకుండా ఉండాలని అన్ని వర్గాల ప్రజలకు. సేవలందించాలని శ్రీనివాస్ కోరారు.

## 42వ డివిజన్లోని రామాలయంలో వైభవంగా కళ్యాణ మహోత్సవం

### పాల్గొన్న మేయర్ గుండు సుధారాణి దంపతులు



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
శ్రీ సీతారాముల వారి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణి అన్నారు. ఆదివారం రోజున శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని 42 వ డివిజన్ రంగశాయిపేటలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో జరిగిన కళ్యాణ మహొత్సవంలో గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు పాల్గొని. ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ సందర్భంగా గుండు సుధారాణి మాట్లాడుతూ రంగసాయిపేటలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందని భద్రాచలం తరువాత ఈ ఈ దేవాలయంలో అంత ఘనంగా ఉత్సవాలు జరుపుతారని బండ్లు తిరగడం, ధ్వజారోహణం, చిన్న రథం, పెద్ద రధాలు తిరగడం ఈ రంగసాయిపేటలోని ఈ దేవాలయ ప్రాముఖ్యత అని అన్నారు. ఈ ఉత్సవాలకు 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు కార్పొరేషన్ ద్వారా లైటింగ్ సౌకర్యంతో పాటు సౌండ్ సిస్టంలను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు.
ఈ ఉత్సవాలలో 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, మహిళా నాయకురాలు మంతెన సునీత, ఆలయ చైర్మన్ పులిగిల్ల వెంకటరామ నరసింహశాస్త్రి, దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీధరాచార్యులు, వేద బ్రాహ్మణులు వెలిదే నరసింహమూర్తిశర్మ, వేలిదే భార్గవశర్మ, వెలీదే ప్రదీప్ శాస్త్రి, దేవాలయ ఈవో వెంకట్రావులతోపాటు ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి సీఎంఓ కిరణ్ రాజ్ కుమార్‌కు ఘన సన్మానం

**నీలగిరి వార్త భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో కొత్తగూడెం**



జిల్లా కేంద్రంలోని సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సీఎంఓ) ఆర్. కిరణ్ రాజ్ కుమార్ ను రామవరం మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు.
సన్మాన కార్యక్రమంలో రామవరం మాదిగ సంక్షేమ సంఘం అంబేద్కర్ భవన్ జిల్లా అధ్యక్షులు కొయ్యడ వెంకన్న, జిల్లా కార్యదర్శి సామర్ల సమ్మయ్య, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బరిగెల భూపేష్ కుమార్, జిల్లా నాయకులు మాతంగి లింగయ్య, మాటేటి గోపాల్, కొత్తూరు మదనయ్య, ఇండిగపల్లి శంకర్, తిప్పారపు ఎల్లయ్య, మాటేటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.
సింగరేణి ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని సీఎంఓ ఆర్. కిరణ్ రాజ్ కుమార్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కొత్తగూడెం ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు పాటుపడతానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మాదిగ సంక్షేమ సంఘం సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి శ్రీధర్ బాబు పర్యటనను విజయవంతం చేయండి

- రూ.110 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- అభివృద్ధి పనుల శంకుస్థాపనలలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు మధుయాష్కీ గౌడ్ గారి పిలుపు
- హస్తినాపురంలో శ్రీధర్ బాబు గారి సభ ఏర్పాట్లను పరిశీలించిన మధుయాష్కీగౌడ్



**ఎల్బీనగర్ నీలగిరి వార్త (ఏప్రిల్ 6):**
ఎల్బీనగర్ నియోజకవర్గంలో రూ.110 కోట్ల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు నేడు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు హాజరవుతున్న నేపథ్యంలో మంత్రిగారి పర్యటనను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లను టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పరిశీలించారు. శంకుస్థాపనల చివరి కార్యక్రమమైన హస్తినాపురం డివిజన్ భీమా నగర చౌరస్తాలో సభ నిర్వహిస్తున్న నేపథ్యంలో అక్కడ చేపట్టవలసిన ఏర్పాట్లను పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. మంత్రిగారి పర్యటనకు సంబంధించి లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ అధికారులతో మాట్లాడారు.

**మంత్రిగారి పర్యటనను విజయవంతం చేయండి..**
జిల్లా ఇన్చార్జి మంత్రి గారు శ్రీధర్ బాబు గారి పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మధుయాష్కీ గౌడ్ సూచించారు. ఐదు చోట్ల ప్రారంభోత్సవాలు శంకుస్థాపన చేపడుతున్న నేపథ్యంలో చైతన్యపురి లోని శివాజీ విగ్రహం చౌరస్తా వద్ద మంత్రి గారికి ఘన స్వాగతం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అక్కడ మంత్రి గారితో కలిసి భారీ ర్యాలీతో కొత్తపేట సప్తగిరి కాలనీ, మనసురాబాద్ సహారా రోడ్డు, లింగోజిగూడ గౌతమ్ నగర్, వనస్థలిపురం క్రిస్టియన్ కాలనీ, హస్తినాపురం భీమా నగర్ చౌరస్తా లలో శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు జరుగుతాయని పేర్కొన్నారు. మంత్రిగారి చేరుకుంటారని వివరించారు.

**కాలనీ సంక్షేమ సంఘాలకు ఆహ్వానం..**
ఎల్బినగర్ నియోజకవర్గంలో రూ.110 కోట్ల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనుల శంకుస్థాపనలు ప్రారంభోత్సవాల కార్యక్రమాలలో ప్రజలు, కాలనీ సంక్షేమ సంఘాలు భాగస్వామ్యం కావాలని మధుయాష్కి గౌడ్ ఆహ్వానించారు. గత పదేళ్లలో రాని నిధులు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో 15 నెలల్లో ఎల్బీనగర్ నియోజకవర్గానికి వచ్చాయని ఆయన వివరించారు. రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా నడిపిస్తుందని వివరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు అండగా నిలబడాలని సూచించారు. మంత్రిగారి పర్యటనలో అందరూ భాగస్వామ్యం కావాలని ప్రజలను కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు గ్రామపంచాయతీ ఎన్నికలు జరపాలి

### మోహన్ నాయక్ గిరిజన సంక్షేమ సంఘం నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి

**దేవరకొండ నీలగిరి వార్త**
గ్రామాల్లో సమస్యల తాండవం – పట్టించుకోని ప్రభుత్వం పతనమవుతున్న గ్రామ పాలన ! – పాలనా శూన్యంతో విలవిలలాడుతున్న గ్రామ పంచా యతీలు – గ్రామీణ ప్రాంతాల్లో పాలనా వ్యవస్థను పటిష్ఠం చేయాలి సర్పంచులు పదవీకాలం ముగిసిన తర్వాత తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీలలో పాలనా వ్యవస్థ పూర్తిగా స్తంభించి పోయింది . సర్పంచులు , వార్డు సభ్యులు , ఎంపీటీసీలు లేని పరి స్థితిలో గ్రామాల్లో సమస్యలు పేరుకుపోతున్నాయి . " ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఈ సమస్యలు పరిష్కారం కాకుండా గ్రామస్తులను స్వాగతిస్తున్నాయి . గ్రామ పంచాయ తీలలో అభివృద్ధి పనులు కుంటుపడడమే కాకుండా , ప్రాథమిక సౌకర్యాలు కూడా అందుబాటులో లేకుండా పోయాయి . గ్రామాల్లో సమస్యల తాండవం ఈ పరిస్థితిని చక్కదిద్దాలంటే ప్రభుత్వం వెంటనే ఎన్నికలు నిర్వహించాలని పలువురు గ్రామస్తులు,సామాజిక విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు . తెలంగాణలో టీఆర్ఎస్ ( ఇప్పుడు బీఆర్ఎస్ ) ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు , గ్రామీణ ప్రాంతాల స్వయం ప్రతిపత్తిని పెంపొందించే ఉద్దేశంతో అనేక తండాలను , గూడాలను గ్రామ పంచాయతీలుగా మార్చి , నూతన పంచా యతీలను ఏర్పాటు చేసింది. ఈ కొత్త గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసింది . అయితే , ఈ పంచాయతీలను నిర్వహించాల్సిన సర్పంచులు , వార్డు సభ్యులు , ఎంపీటీసీలు లేకపోవడంతో ఈ ప్రయత్నాలు ఫలించ లేదు . దీనికి తోడు , గ్రామ పంచాయతీలలో పాలనా బాధ్యతలు చూడాల్సిన అధికారులు కూడా రాకపోవడంతో పరిస్థితి మరింత దిగజారింది . గ్రామాల్లోనూ , పట్టణ సమీపంలోని గ్రామ పంచాయ తీలలోనూ పాలనా వ్యవస్థ పూర్తిగా నిలిచిపోయింది . ఈ సమస్యల్లో ప్రధానమైనవి ఏమిటంటే , చెత్త సేకరణ వంటి ప్రాథమిక పనులు కూడా జరగడం లేదు . అనేక



గ్రామాల్లో చెత్త కుప్పలు పేరు కుపోతూ పరిశుభ్రత సమస్యలు తలెత్తుతున్నాయి . పాలనా అధికా రులు తమ బాధ్యతలను విస్మరించి,పట్టణాలకు లేదా సొంత ఊర్లకు పరిమితమవు తున్నారు . స్పెషల్ ఆఫీసర్లు , పంచాయతీ కార్యదర్శులు కూడా ఈ పరిస్థితిని పట్టించుకోకుండా " చూసి చూడనట్టు " వ్యవహరిస్తున్నారు . దీంతో గ్రామ పంచాయతీలు నిర్వీర్యమై , అభివృద్ధి పనులు ఎక్కడా కనిపించడం లేదు . నల్లగొండ జిల్లాలో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంది . గిరిజన గ్రామాలు , తండాల్లో కనీసం మంచినీటి సౌకర్యం కూడా లేకపోవడం విచారకరం . ఎండాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు . పాలనా అధికారులు ఈ ప్రాంతాలకు రాకపోవడంతో , అభివృద్ధి జాడే కని పించడం లేదు . రోడ్లు , డ్రైనేజీ వ్యవస్థలు , విద్యుత్ సౌకర్యాలు వంటి ప్రాథమిక అవసరాలు కూడా నెరవేరడం లేదు . ఈ పరిస్థితులను సరిదిద్దాలంటే , ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు . సర్పంచులు , ఎంపీ టీసీలు , వార్డు సభ్యుల ఎన్నికలను వేగంగా నిర్వహించి , నూతన పాలక మండళ్లను ఏర్పాటు చేయాలని వారు వేడు కుంటున్నారు . ఎన్నికల ద్వారా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు ఉంటేనే గ్రామ పంచాయతీ లలో పాలన సజావుగా సాగుతుందని , అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని వారి ఆశ . అంతేకాకుండా ప్రభుత్వం తాత్కాలికంగా స్పెషల్ ఆఫీసర్లను నియమించి , వారిపై కఠిన నిఘా ఉంచడం ద్వారా కూడా పరిస్థితిని కొంతవరకు చక్కది ద్దవచ్చని కొందరు సూచిస్తున్నారు . ఇప్పటికైనా ప్రభుత్వం ఈ సమస్యపై దృష్టి సారించి , గ్రామీణ ప్రాంతాల్లో పాలనా వ్యవస్థను పటిష్ఠం చేయాలని అందరూ కోరుకుంటున్నారు .



## భారత మాజీ ప్రధాని స్వర్గీయ డా. బాబు జగ్జీవన్ రాం జయంతోత్సవం

**నీలగిరి వార్త భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో**
కొత్తగూడెం మండలం జరిగిన బి.సి. సంఘం నాయకులు బాబుజగజీవన్ రామ్118.వ. జయంతోత్సవలా కు వోచిన సందర్భంగా కొత్తపల్లి నారాయణ రాజు సభ నుద్దేశించి వేవరించారు బాబుజగ్జీవన్ రాం (ఏప్రిల్ 5, 1908 – జులై 6 1986) పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు మరియు సంఘ సంస్కర్త. బీహార్ లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా కూడా వ్యవహరించారు. పట్టుదల నిండిన ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తూ తన రాజకీయ జీవితాన్ని ఆదర్శప్రాయంగా కొన సాగించారనీ విద్యావేత్తగా, మచ్చలేని నిస్వార్ధ నాయకునిగా, కరవు కోరల్లో చిక్కిన భారతావనిని వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవాన్ని సాకారం చేసి భారత ఆహార గిడ్డంగుల నేర్పరిచిన భారత దార్శనీకునిగా, అభివర్ణించాడు బ్రిటిష్ కాలం నాటి రైల్వే వ్యవస్థను ఆధునికీకరించే దిశగా అడుగులు వేసిన రైల్వేమంత్రిగా, కయ్యానికి కాలుదువ్విన శత్రువును మట్టికరిపించి భారతదేశానికి విజయాన్ని అందించిన భారత సేనకు మంత్రిగా ధీరోదాత్తతను ప్రదర్శించి యావత్ భారత్ ప్రజానీకం గుండెల్లో నేటికీ సజీవంగా ఉన్నారు. దూరదృష్టితో దీర్ఘకాలిక ప్రణాళికారచనలో ఆయనకు సాటిరారన్న రు నాటి నాయకుల మాటలు అక్షర సత్యాలు. చివరికంటూ ఉప్పొంగే ఉత్సాహంతో పనిచేసిన బాబూ జగ్జీవన్‌రామ్ బీహార్ రాష్ట్రంలో షాబాద్ జిల్లాలోని చాందా గ్రామంలో శిబిరాం, బసంతీదేవి పుణ్యదంపతులకు 1908 ఏప్రిల్ 05న జన్మించారు. వీరిది దళిత కుటుంబం కావడంతో నాటి కుల సమాజపు అవమానాల్ని చవిచూశారు. నాటి అంటరాని తనమే జగ్జీవన్



రామ్‌ను సమతావాదిగా మార్చింది. నిరంతరం చైతన్యపూరిత ప్రసంగాలను వినడం,అలవాటుగా ఉండేది.గాంధీజీ నాయకత్వంలో జరిగిన సంపూర్ణ స్వరాజ్య ఉద్యమాలన్ని నిశితంగా గమనించారు. విద్యార్థి దశ నుండే గాంధీజీ (మార్గానికి) అహింసా వాదానికి ఆకర్షితులై 1930లో జరిగిన సత్యాగ్రహొద్యమంలో పాల్గొని లాఠీ దెబ్బలు తిన్నారు. ఒకవైపు "కులం' అణిచివేతను అధిగమిస్తూనే భారత స్వాతంత్ర్య పోరాటంలో మొక్కవోని ధైర్యాన్ని ప్రదర్శించి నాటి జాతీయ నాయకుల్ని సైతం సంభ్రమాశ్చర్యాలకు గురి చేశారు. ఊరికి దూరంగా నెట్టివేయబడ్డ వాడల నుండి ఆత్మవిశ్వాసమనే ఆయుధంతో "కులం' పొరల్ని ఛేదించుకుంటూ రాజకీయాలలో అంచలంచలుగా ఎదిగారు. 1935లో బ్రిటిష్ ప్రభుత్వం కల్పించిన పాలనాధికార అవకాశాన్ని, అందిపుచ్చుకొని 27 ఏళ్ల వయసులోనే బీహార్ శాసనమండలి సభ్యునిగా తన రాజకీయ జీవితాన్ని ఆరంభించి శాసనమండలి సభ్యునిగా, కేంద్రంలో వ్యవసాయ శాఖామంత్రిగా ఆహార శాఖామంత్రిగా, కార్మిక శాఖామంత్రిగా, ఉపాధి పునరావాస మంత్రిగా, రవాణా మంత్రిగా, తంతితపాలా, రైల్వే శాఖా మంత్రిగా ఇంకా కేబినెట్ హొదాల్లో పలు పదవులు అలంకరించి ఆ పదవులకే వన్నెతెచ్చిన జగ్జీవన్ రామ్ అఖండ భారతదేశానికి తొలి దళిత ఉపప్రధానిగా నిజాయితీ, అంకితభావ సేవా తత్పరతలే కవచాలుగా చేసుకొని ఆదర్శప్రాయుడయ్యారు. అందుకే నాటి దేశనాయకులచే ""దేశభక్తుల తరానికి చెందిన మహనీయుడన్న" బిరుదు పొందిన జగ్జీవన్ రామ్‌ది క్రమశిక్షణతో (కూడిన) మెలిగిన జీవితం. అర్ధశతాబ్దం పైగా క్యాబినెట్ హొదాలో పలు పదవులు అలంకరించి మచ్చలేని నాయకుడుగా పేరొందిన ఆయన నేటి రాజకీయ నాయకులకు ఆదర్శం కావాలి. బాధ్యతల్ని చిత్తశుద్ధితో, నిబద్ధతగా నిర్వర్తించడమే కాకుండా ప్రశంసార్హంగా మెలగడంలో జగ్జీవన్ రామ్ నేటి యువతకు ఆదర్శం అయ్యారు. ఇది నేటి యువతకు ఉత్తేజాన్నిస్తుంది. ఘనమైన స్వాతంత్ర్య పోరాట చరిత్రలో చిరస్థాయిగా నిలిచే మహనీయుల సరసన చేరిన జగ్జీవన్ రామ్ దార్శనికత నేటి పాలకులకు లేకపోవడం దురదృష్టకరం. ఆయన ఆదర్శాలను, నిస్వార్ధ రాజకీయ సేవను అమలు చేయడంలోప్రతి ఒక్క ప్రజాప్రతినిధి ఒక అడుగు ముందుకేయడమే జీవితాన్ని దేశ సేవకే అంకితం చేసి నవ భారత నిర్మాణానికి పునాదులు వేసిన బాబూ జగ్జీవన్‌రామ్ ఆలోచనలు, ఆదర్శవంతమైన జీవితం చిరస్మరణీయమైనది. అతి పిన్న వయస్సులోనే నెహ్రూ తాత్కాలిక మంత్రివర్గంలో (1946) చేరి "బేబి మినిస్టర్'గా పిలవబడ్డ జగ్జీవన్ రాం అనతికాలంలోనే తన పరిపాలనా దక్షత, ప్రజలపట్ల ఎనలేని ప్రేమ, నిస్వార్ధ సేవతో అసమాన ప్రతిభ కనబరిచి ఎన్నో ఘన విజయాలు సాధించి తిరుగులేని దేశ నాయకునిగా గుర్తింపుపొందారాని వివరించారు..

## స్మాల్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు





కూకట్ పల్లి ఏప్రిల్ 6 నీలగిరి వార్త

బాలానగర్ ఫతేనగర్ స్మాల్ ఇండస్ట్రీ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ శ్రీరామచంద్రమూర్తి ప్రజాస్వామ్య ప్రాధాన్యతను ఆనాడే శ్రీరాముడు తెలిపారని పాలకుడు ఆదర్శనీయుడుగా ఉండాలని తన పాలనతో శ్రీరాముడు తెలిపారని ఆయన అన్నారు నవమి వేడుకలు అందరిలో కొత్త శోభను ఆవిష్కరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకతీతంగా ప్రాంతాలకతీతంగా శ్రీరామనవమి వేడుకలలో అందరూ పాల్గొనడం సంతోషంగా ఉందని అందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆయన కోరారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటసుబ్బయ్య చందు సుభాష్ సతీష్ రాజేష్ బన్నీ ఉమేష్ తేజ గోపాల్ హరికృష్ణ శంకర్ చందన్ ప్రభాకర్ అన్న పాల్గొన్నారు.

## చందానగర్ డివిజన్‌లో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

### పాల్గొన్న కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని చందానగర్ డివిజన్ పరిధిలోని వేమన కాలనీ, శంకర్ నగర్, ఎస్ వి ఎస్ అవాస అపార్ట్మెంట్స్ సహా పలు కాలనీల్లోని దేవాలయాల్లో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ వేడుకల్లో చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీ సీతారాముల వారి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే, స్వామి వారి కృప ప్రజలందరిపై ఉండాలని దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి , కార్యకర్తలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపల్లి గ్రామంలో ఘనంగా సీతారాముల మహోత్సవం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని లింగంపల్లి మా గ్రామంలో ఆ సీతారాముల వివాహ మహోత్సవ కార్యక్రమం పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లీగల వెంకట్ రెడ్డి , సత్యనారాయణ రెడ్డి , లీగల నరసింహారెడ్డి వారి కుటుంబ సభ్యులు గ్రామంలోని పెద్దలు గ్రామ కమిటీ సభ్యులు, సహోదరులు అన్న తమ్ముళ్లు ప్రజలందరూ కలిసి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆ భగవంతుని కృపకు పాత్రులై తీర్థ ప్రసాదాలు తీసుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ధర్మపాలనకు పెట్టింది పేరైన శ్రీరామచంద్రమూర్తి కరుణాకటాక్షాలు ప్రజలపై ఉండాలని కోరుకుంటున్నాను. సీతారాముల దయ మీ కుటుంబంపై ప్రసరించి, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నా అని అన్నారు. మీకు, మీ కుటుంబ సభ్యుల అందరికీ శ్రీరామనవమి పండుగ పర్వదిన శుభాకాంక్షలు. లికర్చర్ల ఎల్లేష్‌లితెలిపారు.

## పసునూర్‌లో ఘనంగా రాములోరి కళ్యాణం

నీలగిరి వార్త/ ఏప్రిల్ 6 / నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్



నల్గొండ జిల్లా నాంపల్లి మండలం పసునూరు గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండగగా జరిగింది అభిజిత్ లగ్నంలో రాములోరు సీతమ్మ వారి మెడలో మాంగళ్యధారణ చేశారు పసునూరు రామాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆలయ పండితులు శ్రీమన్నారాయణ శాస్త్రోక్తంగా నిర్వహించారు. సీతారాముల కళ్యాణం మహోత్సవానికి గ్రామ ప్రజలు పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు స్వామి వారి అమ్మవారి దర్శనాన్ని చేసుకున్నారు ఈ కార్యక్రమంలో రాగి పని ధనంజయ చారి, దండిగ సాలయ,అబ్బాస్, చల్ల సైదిరెడ్డి, కేశబోయిన కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా రాములోరి కళ్యాణం

### శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డ్ ఛైర్పర్సన్ రాగం సుజాత యాదవ్ గార్ల ప్రథమ తనయుడు నూతన వధూవరులు రాగం అనిరుధ్ యాదవ్-జాగృతి లు సీతరాములకు పట్టు వస్త్రాలు సమర్పించి ఊరేగింపుగా రామచంద్రమూర్తి పంతులు గారి పర్యవేక్షణలో రామాలయంకు తరలివచ్చి సీతరాముల కళ్యాణంలో పాత్రులయ్యారు.శేరిలింగంపల్లి డివిజన్ లోగల హుడా ట్రేడ్ సెంటర్, ఎంఐజి, పాపిరెడ్డి కాలనీ, ఆదర్శ్ నగర్, బాపునగర్, నల్లగండ్ల హుడా మరియు వివిధ కాలనీలలో "శ్రీరామనవమి" పురస్కరించుకొని ఏర్పాటు చేసిన "శ్రీశ్రీశ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో" కార్పొరేటర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాద ములను స్వీకరించారు. శ్రీ సీతారామచంద్రుల ఆశీస్సులకు పాత్రులయ్యారు. పచ్చటి పందిళ్లు.. ముత్యాల తలంబ్రాలు..వేదపండితుల మంత్రోచ్చారణలు..మేళతాళ ల సందడి..అశేష భక్తుల జయజయ ధ్వానాల నడుమ శ్రీరామ నవమి వేడుకలు అత్యంత వైభవోపేతంగా సాగాయి. శేరిలింగంపల్లి నలుమూలల రాములోరి కల్యాణాన్ని వేడుకగా నిర్వహించారు. జగధబిరాముడి పెండ్లి వేడుకను కనులారా వీక్షించిన భక్తులు తన్మయత్వంలో మునిగిపోయారు. జై శ్రీరాం.. జై జై శ్రీరాం నినాదాలు చేస్తూ భక్తిభావం చాటుకున్నారు

ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, శేరిలింగంపల్లి నియోజకవర్గ మరియు డివిజన్ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా శ్రీరామనవమిని భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలను కోర్చిన సీతారాముల పవిత్ర బంధం అజరామరమైనదని, రాబోయే తరాలకు ఆదర్శనీయ మైనదని కార్పొరేటర్ గారు తెలిపారు. సీతారాముల ఆశీస్సులు ప్రజలకు ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవనం సాగించేలా దీవించాలని సీతారామచంద్ర మూర్తులను ప్రార్థించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మిర్యాల రాఘవరావు, మాజీ కౌన్సిలర్ సోమదాస్, రవీందర్ రావు, కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, జనార్ధన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పవన్, మహేష్, పురం విష్ణు వర్ధన్ రెడ్డి, కృష్ణ రెడ్డి, కే రాంచందర్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, వార్డ్ మెంబర్ రాం బాబు, రాజ్ కుమార్, విజయ్, మహేందర్ సింగ్, హుడా ట్రేడ్ సెంటర్ రామాలయ కమిటీ మెంబర్స్, తదితర ఆలయ కమిటీ మెంబర్స్, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ 46వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం

నీలగిరి వార్త/ ఏప్రిల్ 6/ నల్గొండ జిల్లా ప్రతినిధి: శంకర్



వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామం లో వేములపల్లి మండల బీజేపీ అధ్యక్షులు పెదమాం భరత్ ఆధ్వర్యంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధి గా బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్ రావు రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అని వర్గ ల అభివృద్ధి బీజేపీ లో మాత్రమే సాధ్యం అని దేశం కోసం దర్మం కోసం నిస్వార్థం గా బీజేపీ లో కార్యకర్తలు నాయకులు పని చేస్తారు అని, దేశ అభివృద్ధి బీజేపీ లక్ష్యం అని, పార్టీ కోసం పని చేసే వారికీ పార్టీ లో తప్పకుండ గుర్తింపు ఉంటుంది అని,వచ్చే ఎన్నికలలో బీజేపీ తప్పకుండ విజయం సాధిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు చిల్లంచర్ల అభి, చిర్ర సాంబమూర్తి చల్లమల్ల సీతారాం రెడ్డి అశోక్ రెడ్డి జవ్వాజి సత్యనారాయణ, పెదమాం ప్రసాద్, లవయ్య, మజ్జిగపు రామ్ రెడ్డి,సతీష్, అనిల్ వెంకటేష్, సాయి, రాంబాబు, రమేష్, రవి, నిఖిల్, సందీప్, మహేష్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

మద్దిరాల నీలగిరి వార్త ఏప్రిల్ 7



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం ముద్దిరాల మండలంలో సీతారాముల కళ్యాణం మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది మండల కేంద్రం మద్దిరాలలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆదివారం సీతారాముల కళ్యాణం నిత్య పూజారి ఆమంచి అనంతరామశాస్త్రి ఆధ్వర్యంలో ప్రవరశ్రీ దంపతులు మరియు పాక సరస్వతి సోమలింగం దంపతులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్దిరాల గ్రామ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు మద్దిరాల గ్రామ ప్రజలు పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆ శ్రీరామ చంద్రుని కోరుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మద్దిరాల నీలగిరి వార్త ఏప్రిల్ 7



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగినది మండల కేంద్రం మద్దిరాలలో ఆదివారం బిజెపి మండల అధ్యక్షులు వద్దానం కిరణ్ ఆధ్వర్యంలో 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అటల్ బిహారి వాజ్పేయి లాల్ కృష్ణ అద్వానీ లచే 1980 ఏప్రిల్ 6న భారతీయ జనతా పార్టీ స్థాపించబడినది అటల్ బిహారీ వాజ్ పేయి భాజపా తొలి అధ్యక్షుడిగా నియమించబడ్డారు దేశంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడంతోనే దేశం అన్ని రంగాలలో ముందుకు వెళుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మూడు పర్యాయాలుగా అవినీతి లేకుండా దేశంలో సుపరిపాలన కొనసాగిస్తున్నారు రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పెద్దూరి తులసీదాస్ ధనియాల శ%శీ%బయ్య విక్రమచారి శ్రీహరి గంగాధర్ రాము నితిన్ రెడ్డి జనార్ధన్ ప్రశాంత్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం పోసిన డాక్టర్‌కు కృతజ్ఞతలు తెలియజేసిన పేషంట్ సత్తయ్య

దేవరకొండ నీలగిరి వార్త



గుండె నొప్పితో దేవరకొండ పట్టణంలోని భవిత డిగ్రీ కళాశాల క్రింద ఉన్న వినాయక ఆసుపత్రి కి గత నెల 17న మెరుగైన వైద్యం కోసం వచ్చిన పాల్వాయి గ్రామానికి చెందిన గిరి సత్తయ్య ఆదివారం డాక్టర్ విజయ్ కుమార్ మద్దిని ఆసుపత్రి లో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పేషంట్ గిరి సత్తయ్య మాట్లాడుతూ గుండె నొప్పితో రావడంతో వినాయక ఆసుపత్రికి వచ్చానని వైద్యం చేస్తుండగానే స్పృహ తప్పి పడిపోయానని తన ప్రాణాలను కాపాడడం కోసం డాక్టర్ విజయకుమార్ సిపిఆర్ చేసి ప్రాణాలను కాపాడాడని అందుకు తనకు తన జీవితాంతం కృతజ్ఞతగా ఉంటానని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ సరియైన సమయంలో సత్తయ్యను ఆసుపత్రికి తీసుకువచ్చిన బంధువులకు కృతజ్ఞతలు తెలిపారు. తన వంతుగా వైద్యం చేశానని సత్తయ్య ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నారని ఆయనకు మరిన్ని సూచనలు చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది మహమ్మద్ జుబేర్, పొట్టుముత్తు సాయి వెంకట్, కుంటి గొర్ల కృష్ణ యాదవ్, వి .అరుణ, మహమ్మద్ జుబీన్, ముదిగొండ ప్రియాంక, ఇమ్మానియేల్ గిరి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఉన్న గ్రామంలో అల్లర్లు సృష్టించొద్దు

### కోదాడ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పందిరి నాగిరెడ్డి



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:

మునగాల:మండలపరిధిలో ముకుందాపురం గ్రామం చెందిన రైతు ముసుకుల సైదిరెడ్డి శనివారం ఉదయం పదిగంటల సమయంలో కాలవ గట్టు దగ్గరలో ఉన్న తన వ్యవసాయ భూమి వద్ద స్టాటర్ను తీసుకొని రావటానికి పోగా అప్పటికే కరెంటు వైరు కలిపి ఉండటంతో విద్యుత్ షాకు గురి అయినారని చుట్టుపక్కల కారం చల్లి ఉన్నదని హత్య ప్రయత్నానికి పాల్పడ్డారని పోలీసులు నిందితుల్ని త్వరగా పట్టుకుని కఠినంగాశిక్షించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందిరి నాగిరెడ్డి డిమాండ్ చేశారు, మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రశాంతంగా ఉన్న గ్రామంలో ఇలాంటి అలజడి సృష్టిస్తున్నారని అలాంటి వారిని గ్రామం నుండి బహిష్కరిస్తామని గ్రామ పెద్దలు అందరం కలిసి మాట్లాడుకున్నామని అన్నారు. ఈ విషయంపై మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలను కలిసి సమస్యను విన్నపిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు ఆదామ్, నాగరాజు, ఉపేందర్, పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో ఛీఫ్ వీప్ మహేందర్ రెడ్డి , ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





తాండూరు / ఏప్రిల్ 6 :

శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం కనుల పండుగగా నిర్వహించారు. ఆదివారం యాలాల మండలం జూంట్టు పల్లి శ్రీరాముల వారిదేవాలయంలో జరిగిన వేడుకల్లో ప్రభుత్వ ఛీఫ్ వీప్ మహేందర్ రెడ్డి , తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి లు పాల్గొన్నారు. శ్రీరామనవమి సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం జుంటుపల్లి శ్రీ రామ స్వామి ఆలయంలో నిర్వహించిన "శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు సమర్పించి, శ్రీ సీతారాముల వారి కళ్యాణంలో పాల్గొన్నారు. అదేవిదంగా తాండూరు పట్టణలోని వివిధ ఆలయాల్లో నిర్వహించిన వేడుకల్లో ఛీఫ్ వీప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి లు వేరువేరుగా హాజరై పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో నాయకులు దారాసింగ్, పట్లోళ్ల బాల్ రెడ్డి, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



తాండూరు / ఏప్రిల్ 6 :

శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. ఆదివారం శ్రీ రామ నవమి సందర్భంగా తాండూరు పట్టణం రామ్ మందిర్, సీతారాంపేట్, గణేష్ టెంపుల్, కన్య పాఠశాల, సాయిపూర్, సీసీఐ కాలనీ, మలరెడ్డిపల్లి, ఓల్డ్ తాండూరు లో జరిగిన సీతా రాముల కళ్యాణంలో పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఆయన వెంట నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త తల్లీని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



తాండూరు /ఏప్రిల్ 6:

అనారోగ్యంతో చికిత్స పొందుతున్న బీ ఆర్ ఎస్ కార్యకర్త తల్లిని మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పరామర్శించారు. యాలాల మండలం రాఘవాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సురేష్ తల్లి అనారోగ్యంతో తాండూరు జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆస్పత్రికి వెళ్లి పరామర్శించిన పైలెట్ రోహిత్ రెడ్డి.


## హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చందా నగర్ జాతీయ రహదారిపై చలివేంద్రం ను హెూప్ ఫౌండేషన్ ఛైర్మన్ కొండ విజయ్ కుమార్ అదివారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ అనంతరం పాదాచారులకు మజ్జిగను అందచేశారు. వేసవి కాలంలో పాదచారుల దాహార్తిని తీర్చేందుకు తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం గత 10 సంవత్సరాలుగా ఏర్పాటు చేస్తున్నట్లు కొండ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్వాడీ సమాజ్ సభ్యులు సునీల్, రాజేశ్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యానగర్‌లో కన్నులపండువగా శ్రీ సీతారాముల కళ్యాణం



**నీలగిరి వార్త, సూర్యాపేట:-**
జిల్లా కేంద్రంలోని 45 వ వార్డు రామలింగేశ్వర ధియేటర్ చౌరస్తా లో శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేదపండితులు జూనుతుల శ్రీనాధ శర్మ ఆధ్వర్యంలో మంత్రోచ్ఛారణల మధ్య సీతారాముల కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్థానిక వ్యాపారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, వాసవి క్లబ్, లయన్స్ క్లబ్ సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణం తిలకించారు. వచ్చిన అతిధులను ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు గండూరి క్రపాకర్, అధ్యక్షులు సవరాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీనివాస రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, పెద్దిరెడ్డి గణేష్, మిర్యాల కృష్ణమూర్తి, కొసమ శ్రీనివాస్, బండారు యాదగిరి, నల్లపు శ్రీనివాస్, ఎలగందుల సుదర్శన్, కూరెళ్ల ప్రహ్లాద చారి, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# దయచేసిరుణాలు చెల్లించిన రైతులు ఎవరు కూడా అధైర్యపడవద్దు...

## తాడువాయి సొసైటీ చైర్మన్ తోగరు సీతారాములు

**మునగాల ప్రతినిధి (పాత కోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 6**



మునగాల: మండల పరిధిలోనితాడ్వాయి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రుణాలు చెల్లించిన రైతులు అధైర్యపడవద్దు అని సొసైటీ చైర్మన్ తొగర్ సీతారాములు అన్నారు. మండలంలో తాడ్వాయి వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన సంఘటనపై పత్రిక ప్రకటన ద్వారా ఆయన మాట్లాడారు. వ్యవసాయ రుణాల తో పాటు దీర్ఘకాలిక రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో రుణాలు చెల్లించి సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. సంఘంలో జరిగిన అవకతవకలు నా ప్రమేయం లేకుండానే జరిగింది అని ఆవేదన వ్యక్తం చేశారు. పాలక వర్గం సమిష్టి కృషితో 80 లక్షలు నష్టంలో ఉన్న సంఘాన్ని ప్రస్తుతం 2 కోట్ల ఆదాయంతో లాభాల్లో ఉన్నది అని తెలిపారు. ఇన్సూరెన్సుకు సంబంధించి బ్యాంక్ అధికారుల, సహకార సంఘం సీఈఓ అవగాహన లోపంతో నగదు స్వాహా చేయడం వాస్తవమే కాని అంగీకరించారు.నాపై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తూ కంటతడి పెట్టారు.

# ఘనంగా సీతారాములవారి కళ్యాణ మహోత్సవం

## పీటలమీదకూర్చున్న ఎస్సై ప్రవీణ్ కుమార్ దంపతులు



**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 06**
మునగాల: శ్రీరామ నవమి సందర్భంగా మునగాల మండల కేంద్రంలోని శ్రీ రామచంద్ర దేవాలయం లో ఆదివారం సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగ నిర్వహించారు సీతారామ కళ్యాణం మహోత్సవంలో స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ దంపతులు, శ్రీరామకృష్ణ నిహాల్ నాగ సంతోషి దంపతులు పీటల మీద కూర్చొని సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు అనంతరం తొగటి వేలాద్రి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, అనంతరం సీతా రాముల వారి శోభాయాత్ర నిర్వహించారు,ఈ కార్యక్రమంలో పురోహితులు గ్రామ పెద్దలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భద్రాద్రి రాములు వారి సన్నిధిలో ఎంపీ రవిచంద్ర



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
కుటుంబ సమేతంగా స్వామి వారి కళ్యాణం తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మి, కుటుంబ సభ్యులతో కలిసి భద్రాచలం (భద్రాద్రి) శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.ఎంపీ రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మి, కూతురు డాక్టర్ గంగుల గంగాభవాని,పెద్దన్న వద్దిరాజు కిషన్ కూతురు-అల్లుడు సునీత-డాక్టర్ జే.ఎన్.వెంకట్ ,మనవళ్లు గంగులసనవ్,గంగుల సౌరవ్ లతో కలిసి ఆదివారం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించి తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వేద పండితులు ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించి,ఆయనకు, కుటుంబ సభ్యులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు.

# కన్నుల పండుగగా రాములోరి కళ్యాణం





**గట్టుపల్ నీలగిరి వార్తా ప్రతినిధి ఏప్రిల్ 6:**
శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని ఆదివారం గట్టుప్పలమండలం చేరిగూడెం రాములవారి ఆలయంలో సీతారాముల కల్యాణ వేడుకలను కన్నుల పండుగ గా అంగరంగ వైభవంగా జరిగాయి. వేదమూర్తులైన బ్రహ్మశ్రీ మాడ పాపయ్య శర్మ వేదమంత్రోచ్చారణ తో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కళ్యాణ మండపాన్ని రంగురంగుల పూలతో మామిడి తోరణాలతో సుందరగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన కళ్యాణ వేదికపై స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పంచామృత అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి సుందరంగ ఆలంకరించారు. వడపప్పు పానకం ప్రసాదంగా స్వామివారికి నివేదన చేశారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని టెంకాయలు కొట్టి, తలంబ్రాల బియ్యాన్ని సమర్పించి మొక్కలను తీర్చుకున్నారు. పిల్లా పాపలు వాడి పంటలు సుభిక్షంగా ఉండేలా దీవించాలని స్వామి అమ్మవార్లను ప్రార్థించారు. ముందుగా ఆలయ కమిటీ చైర్మన్ గోడ్డేటి సైదులు ధనలక్ష్మి దంపతులు ముత్యాలమ్మ పెద్దమ్మ తల్లి అమ్మవార్లకు ఆలయ అర్చకులు అశోక్ పంతులు మంత్రో చ్చారణతో పూజలు నిర్వహించి పట్టువస్త్రాలు సమర్పిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువ కులు మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

## బిజెపి జెండాను ఎగురవేసిన కొల్లూరి యోగానంద్

**వరంగల్ సిటీ నీలగిరి వార్త.**
భారతీయ జనతా పార్టీ 46వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేట నెహ్రూ విగ్రహం వద్ద పార్టీ జెండా ను ఎగుర వేయడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర నాయకులు కొల్లూరు యోగానంద్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా యోగానంద్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశ అభివృద్ధే ధ్యేయంగా స్థాపితమై, ప్రజా సంక్షేమం, దేశ నిర్మాణం కోసం కోట్లాది కార్యకర్తల నమ్మకంతో ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశం ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన



దేశాలలో ఒకటిగా నిలిచిందని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధి కోసం కష్టపడుతున్న బీజేపీ నాయకులకు, కార్యకర్తలందరికీ బిజెపి వ్యవస్థాపక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కందగట్ల సారంగపాణి, షేర్ల అనిల్ కుమార్, దూడె పరమేష్, మంద బాబురావు, గుండు రాజు, కొంగొండి శ్రీను, దుగ్యాల అశోక్, ఆవునూరి వంశీ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎనిమిదో రోజు లిల్లీ పూలతో లక్ష పుష్పార్చన

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో వసంత నవరాత్ర మహూత్సవములు ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. ఎనిమిదవ రోజు కార్యక్రమాలల ఆదివారం భాగంగా ఉదయం సుప్రభాత సేవ, నిత్యాహ్నికం జరుపడిన పిమ్మట కల్పోక్త ప్రకారం వసంత నవరాత్ర ఉత్సవాల సందర్భంగా జరుపవలసిన విశేష జపహెరీమార్చనాభిషేకములు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి లిల్లీ పూలతో లక్షపుష్పార్చన జరిపి అమ్మవారికి నివేదనలు సమర్పించి భక్తులకు ప్రసాద వితరణ జరిపారు. ఈ రోజు లక్షపుష్పార్చన కార్యక్రమానికి ఉభయదాతలుగా ఓదెల సంపత్ వ్యవహరించారు. అనంతరం ఉభయదాతలకు అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ రోజు ఆదివారం కూడా కావడంతో భక్తులు అమ్మవారి దర్శనానికి పోటెత్తారు.ఆదివారం సాయంకాలం గం|| 7-30 ని||లకు శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవోపేతంగా కన్నుల పండుగగా ప్రధానార్చకులు శ్రీ



భద్రకాళి శేషు ఆధ్వర్యవమున దేవాలయ స్నపన మండపంలో నిర్వహించబడింది. ఈ కళ్యాణంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు ప్రసాదం అందజేశారు. ఈ రోజుతో వసంత నవరాత్ర మహూత్సవములు ముగిశాయని ఆలయ ఈ.ఓ శేషుభారతి తెలిపారు.

# దుర్గామాతా ఆలయంలో ఘనంగా శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణం

**నర్సంపేట నీలగిరి వార్త.**
స్థానిక నర్సంపేట కోర్టు ప్రాంగనం శ్రీ దుర్గామాతా ఆలయం అతి పురాతన శక్తి పీఠం తలంచే కోరికలను కొంగు బంగారంగా నిలయమై ఈ రోజున ఆలయంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి శ్రీరామ నవమి పర్వదినం సందర్బంగా కళ్యాణమహోత్సవం అర్చకులు దాస్యం. రంగనాథ స్వామి జరిపించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ రాముడు ధర్మ పాలన తండ్రి యొక్క సంఖల్పమును గౌరవించి, ఒకసారి, ఒక మాట, ఒక ప్రతిజ్ఞ ను నిలబెట్టుకొని రాజ్యపాలన భరతుడికి ఇచ్చి, తాను అడవుల కై అజ్ఞాతం తీసుకున్నాడు,"సీతారాముల అన్యోన్యమైన దాంపత్యం, లక్ష్మణుని నిస్వార్ధమైన సహకారం, భరతుని నిష్కళంకమైన ప్రేమ, హనుమంతుని అచంచలమైన భక్తి, దశరథరాముల మధ్య కనిపించే తండ్రీకుమారుల ప్రేమ మనందరికీ ఆదర్శం ఆ దివ్యమైన బంధాలు మీ జీవితం లోనూ ప్రతిఫలించాలని ప్రజలను దీవుస్తూ మీ కుటుంబ సభ్యులపై కూడా శ్రీసీతా రాములవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అందరికి ఆశీర్వాదం చేశారు, ఆనం



తరం భక్తులచే తాళంబ్రాలు పోయించారు, మాల ధారణ పాటతో ఆటాపాటలతో మహిళలు ముందుకు వచ్చారు భక్తి శ్రద్దలతో ప్రార్థిస్తూ" - శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి, చివరగా శోభన్ వ్యవహారం కర్త మాట్లాడుతు సహకరించిన అందరికి మరియు శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమం లో గోపాల. శోభన్ విష్ణులత, పెండ్యాల. యాదగిరి శారదా, నరేష్ మునిగాల వెంకట్ రెడ్డి మహిళలు చిన్నారులు పెద్దలు పాల్గొన్నారు.

# ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్న బుకీ అరెస్ట్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**
గత 10 రోజుల క్రితం హన్మకొండ పోలీస్ వారు ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న ఏజెంట్ అయిన చింతపండు కృష్ణ %=%/0 హైదరాబాద్ మెడిశెట్టి నరేష్, మరియు ఆటగాళు పులి ఓంకార్ పల్లపు సురేష్ హన్మకొండ వాస్తవ్యులను అరెస్ట్ చేసి వీరి నుండి 1,58,000/- రూపాయలు సెల్ ఫోన్స్ స్వాదీనం చేసుకొని అరెస్ట్ చేయగా వీరి విదారణలో ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ బుకీ అయిన గట్టం వీరమణి కుమార్ ఏ పండు %వా/శీ% రాయుడు, వయస్సు: 28సం.లు, కులం: కాపు, వృత్తి: గుమస్తా, %=/శీ ఎ.చీశీ%.32-6-12, యల్లావారి వీది సినిమా రోడ్డు, కాకినాడ. పేరు చెప్పగా ఈరోజు ఇతనిని హన్మకొండ పద్మాక్షి కాలనీ వద్ద పట్టుకొని విచారించగా ఇతను 2023 సంవత్సరంలో గోవాకు వెళ్ళినప్పుడు యోగేష్ గుప్తాఏ జోగేష్ గుప్తా %=/హ% హైదరాబాద్ పరిచయం అయ్యడాని, ఇతను ఆన్లైన్ గేమ్ క్రికెట్ బెట్టింగ్ ఇట్టి యాప్ లో క్రికెట్ మ్యాచ్ లు జరిగినప్పుడు ఆన్లైన్ లో బెట్టింగ్ చేయమని చెప్పినాడు, అందులో వచ్చినా లాభం లో తనకు 9% వాటా ఇస్తానని చెప్పగా వీరమణి కుమార్ ఏ పండు ఒప్పుకోవడంతో యోగేష్ గుప్తా ఏ జోగేష్ గుప్తా వీరమణి కుమార్ ఏ పండు కు %ఘునస్త్రవ వఊఎష్టుఅస్త్రవ% యాప్ గురుంచి చెప్పి దీనికి సంబందించిన లింకు (సైటు) యొక్క %ఖంవతీ ఖుఎవ% మరియు %జూఖంంషశీతీస% ఇచ్చినాడని, అలాగే వీరమణి కుమార్ ఏ పండుకు సంబందించిన అకౌంటు నెంబర్స్ ఇస్తే వచ్చిన డబ్బులలో 1% కమిషన్ ఇస్తాను అని చెప్పగా వీరమణి కుమార్ ఏ పండు, తన అకౌంటు నెంబర్ తన ఫ్రెండ్ అకౌంటు నెంబర్ ఇవ్వగా ఇట్టి అకౌంటు లలో 5 కోట్ల వరకు బెట్టింగ్ డబ్బులు రాగా ఇందులో 3 కోట్లు యోగేష్ గుప్తాఏ జోగేష్ గుప్తాకు సంబందించిన వివిద అకౌంటు లకు పంపిచ్చినాడని




మిగతా రెండు కోట్ల లలో ఒక్క కోటి ఆట ఆడిన వారికి ఇవ్వగా వీరమణి కుమార్ ఏ పండు వద్ద కోటి రూపాయలు ఉండగా ఇందులో ఒక్క ప్లాట్ కాకినాడలో, రెండు వైన్ షాప్ కాకినాడలో తీసుకున్నాడని చెప్పినాడు ఈరోజు హన్మకొండకు రాగా ఇతని పట్టుకొని ఇతని నుండి ఈ క్రింది వాటిని స్వాదీనం చేసుకున్నాము.పై నెరస్థుల నుండి స్వాధీనం చేసుకున్న వస్తువుల వివరాలు:1. 1,50,000/- రూపాయల నగదు,2 .2- సెల్ ఫోన్లు పరారీలో ఉన్న నేరస్తులు1కితిరి రంజీత్ %=%/0 హన్మకొండ ఆటగాడు 2 యోగేష్ గుప్తాఏ జోగేష్ గుప్తా %=/శీ% హైదరాబాద్ (బుకీ) ఈవిషయంలో హన్మకొండ %ూజూ% ఆన్లైన్ బెట్టింగ్ ఆడుతున్న యువతకు వీటి మోజులో పడి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కేసుల పాలు కావొద్దని సూచన ఇవ్వడం జరిగినది.పై నెరస్థుల పట్టుకున్న అధికారులను పోలీస్ సిబ్బందిని %ూజూ% అభినందిచారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం

## మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైభవంగా వేడుకలు



**నీలగిరి వార్త, సూర్యాపేట:-**
సూర్యాపేట పట్టణంలోని 44 వ వార్డు స్థానిక విజేత హెూటల్ చౌరస్తా వద్ద మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ 44 వ వార్డు మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణం పురోహితుల వేదమంత్రాల సాక్షిగా స్వామి వారి కళ్యాణం కమనీయం రమణీయంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలకు మహిళలు వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జిల్లా ప్రజలు సుఖ సంతోషాలతో స్వామివారి కృపా కటాక్షాలతో ఉండాలని సీతారాములవారిని వేడుకున్నారు. అనంతరం కళ్యాణానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు వార్డు ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కార్పొరేషన్ నిధులు వెంటనే విడుదల చేయకుంటే ఉద్యమిస్తాం - రాయిరాల సుమన్



**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 6**
మునగాల: మునగాల మండల కేంద్రంలో,పెండింగ్ %ాజ% కార్పొరేషన్ నిధులు విడుదల చేసి, లబ్ధిదారుల అకౌంట్ లో సబ్సిడీ వేయాలని, లేదంటే లబ్ధిదారులందరం కలిసి ఉద్యమం చేస్తామని రాయిరాల సుమన్ అన్నారు. 2020-21 ఆర్థిక సంవత్సరంకి సంబందించిన అర్హులని ఎంపిక చేసి నేటివరకు నాటి, నేటి ప్రభుత్వాలు సబ్సిడీ లోన్ ఇవ్వకుండా జిల్లాలో 609 మంది అర్హులను ఇబ్బంది పెడుతున్నాయని, తక్షణమే నిధులు విడుదల చేయాలనీ, నిధులు విడుదల చేయటం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తేవటానికి, 2020-21 ఆర్థిక సంవత్సరానికి ఇంటర్వ్యూ ద్వారా సబ్సిడీ లోన్ కు సెలెక్ట్ అయిన 609 మంది రేపు కలెక్టర్ ఆఫీస్ లో నిర్వహించే గ్రేవెన్స్ డేకి రావాలి అని రాయిరాల సుమన్ పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో,అర్హులు, పేరం కుమారి, కొమ్ము లావణ్య, నూకమల్ల నాగమణి, తదితరులుపాల్గొన్నారు.

# శీ శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఘనంగా సీతారాములకళ్యాణ మహోత్సవం



**మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: ఏప్రిల్ 06**
మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో శ్రీశ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆదివారం సీతారాముల కళ్యాణం నిత్య పూజారి వారణాసి భాస్కర్ చర్మ ఆధ్వర్యంలో, ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు, దేవాలయకమిటీ చైర్మన్ జూకూరి అంజయ్య, మాట్లాడుతూ కలకోవా గ్రామ ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు, కలకోవ గ్రామప్రజలు పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆ శ్రీరామచంద్రుని కోరుకున్నట్లు తెలిపారు,ఈకార్యక్రమానికి గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారాముల కళ్యాణ మహోత్సవంలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాదాలు ప్రసాదించారు, ఈ కార్యక్రమంలో దేవాలయకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 21వ డివిజన్‌లో వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణము మహోత్సవం



**వరంగల్ సిటీ నీలగిరి వార్త.**
వరంగల్ జిల్లా 21 డివిజన్ ఎల్ బి నగర్ లక్ష్మీ గణపతి గుడి అవరణలో శ్రీ సీత రామ కళ్యాణ మహోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది ఇ కళ్యాణ మహోత్సవానికి వరంగల్ ట్రాఫిక్ ఎసిపి తీర్థాల సత్యనారాయణ కుటుంబ సమేతముగా కళ్యాణ మహోత్సవం లో పాల్గొన్నారు ఈ కళ్యాణ మహోత్సవం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, లక్ష్మీ గణపతి గుడి వ్యవస్థాపకులు, భారత్ సేన యూత్ సభ్యులు నిర్వాహకులు , భక్తులు పాల్గొన్నారు కళ్యాణ అనంతరం అన్న ప్రసాదం వితరణ జరిగింది.

